వసతుల కల్పనకు కృషి చేస్తాం

బొజ్జుగూడలో భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ కనక మోతుబాయి

నార్నూర్, ఫిబ్రవరి 26 : గ్రామాల్లో వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తామని ఎంపీపీ కనక మోతుబాయి అన్నారు. సోమవారం కొత్తపల్లి(హెచ్) గ్రామ పంచాయతీ పరిధిలోని బొజ్జుగూడలో మల్టీపర్పస్ కేంద్ర భవనానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎం జన్మన్‌లో భాగంగా ప్రభుత్వం భవన నిర్మాణానికి రూ.60లక్షలు మంజూరు చేయగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జాదవ్ రేణుకాదిలీప్, కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి, ఐటీడీఏ ఏఈ రాథోడ్ సునీల్, మాజీ సర్పంచ్‌లు రాథోడ్ సుభద్ర–రమేశ్వర్, చౌహాన్ దిగంబర్, తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి నిరాజ్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి


చైర్మన్‌ను శాలువాతో సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

బోథ్, ఫిబ్రవరి 26 : బోథ్ మార్కెట్ యార్డులో సీసీ కెమెరాలతో పాటు అవసరమైన చోట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. అనంతరం చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యుడు అబ్బును శాలువాలతో సన్మానించారు. పంటల కొనుగోలు సమయంలో లైటింగ్, సీసీ కెమెరాలు లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చారు. సమావేశంలో చర్చించి పాలవర్గం అనుమతితో ఏర్పాటు చేయిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బీ గోవర్ధన్, షాకీర్, నరేశ్, సుమేర్ పాషా, ప్రేమ్, మున్సిప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసర్ అహ్మద్, గట్ల గంగాధర్, పసుల చంటి, అబూద్ పాల్గొన్నారు.

సరైన కొలతలతో పని చేయాలి

కూలీలతో కలిసి పని చేస్తున్న ఎంపీడీవో బాల గంగాధర్

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 26: ఉపాధి హామీ కూలీలు సరైన కొలతలతో పనులు చేయాలని ఎంపీడీవో బాల గంగాధర్ సూచించారు. సోమవారం సిరికొండలోని శివారులో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలతో కలిసి ఆయన పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న వారు వంద రోజుల పనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీతో వలసలు నివారించవచ్చని పేర్కొన్నారు. ఆయన వెంట ఏపీవో శేషారావ్, తదితరులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తాంసి: అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తాంసి, ఫిబ్రవరి 26 : బోథ్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. సోమవారం తాంసి మండలం కప్పర్ల గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రూ.50 లక్షలతో ఆలయ కల్యాణ మండపం, రూ.43 లక్షలతో శ్రీ రామాలయం పునఃనిర్మాణాలకు ఆయన భూమిపూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నగేశ్, జడ్పీటీసీలు తాటిపల్లి రాజు, సుధాకర్, ఎంపీపీ మంజులాశ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ సదానందం, బీఆర్ఎస్ నాయకులు మహేందర్, రజనీకాంత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత భావనను అలవరుచుకోవాలి

నేరడిగొండ, ఫిబ్రవరి 26 : ఆధ్యాత్మికత భావనను ప్రతి ఒక్కరూ అలవరుచకోవంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. చించోలి గ్రామ సమీపంలోని హనుమాన్ మందిరం వద్ద నిర్మించిన హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాలొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్ల విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి తన సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎలేటి దేవేందర్ రెడ్డి, డాక్టర్ స్వామి, రాంరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బుగ్గారం(బీ) గ్రామానికి చెందిన లచ్చు నాయక్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ రాథోడ్ సజన్, నాయకులు దేవేందర్‌రెడ్డి, కృష్ణ, సురేందర్, వసంత్‌రావ్, జాదవ్ కపిల్, బిక్కు, లింగన్న, రాజేశ్వర్, రాథోడ్ నారాయణ, పాండు ఉన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంతోనే గ్రామాలాభివృద్ధి

మాట్లాడుతున్న ఎంపీపీ గండ్రత్ రమేశ్

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 26 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ.కోట్ల నిధుల వ్యయంతో గ్రామాలాభివృద్ధి జరిగిందని, మాజీమంత్రి జోగు రామన్న చొరవతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచాయని ఆదిలాబాద్ రూరల్ ఎంపీపీ గండ్రత్ రమేశ్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి లాండసాంగి గ్రామంలో చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మాజీ మంత్రి జోగు రామన్న కృషితోనే నేడు గ్రామాల్లో అభివృద్ధి చూడగలిగామని, ఎన్నికల ముందు పార్టీలు మారిన కాంగ్రెస్ నాయకులు కళ్లుండి అభివృద్ధి చూడలేక నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. గ్రామంపై కక్ష సాధింపుగా వ్యవహరించారని వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు. ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లోనే లాండసాంగి గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.57 లక్షల నిధులను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి కార్యక్రమాల సమయంలో కనీస ప్రోటోకాల్ పాటించని కాంగ్రెస్ నేతలు తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాల్లో కనీస వసతుల కల్పన కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.44 కోట్లతో డబుల్ రోడ్డు పనులు మరమ్మతులు చేస్తూ అభివృద్ధి పనులు జరిగాయని స్పష్టం చేశారు. మాజీ మంత్రి జోగు రామన్నపై విమర్శలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ పరమేశ్వర్, సోనేరావ్, మోతీరాం, నాగన్న, మల్లేశ్ పాల్గొన్నారు.

నేడు రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

నేరడిగొండ, ఫిబ్రవరి 26 : మండల కేంద్రంలో నిర్మించిన రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు నవగ్రహ, శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మూడు రోజులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

తాంసి(తలమడుగు), ఫిబ్రవరి 26 : తలమడుగు మండలం నందిగామ గ్రామంలో సోమవారం ఎంపీపీ సోయం బాపురావ్, జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డితో కలిసి రూ.10 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కల్యాణం రాజేశ్వర్, ప్రకాశ్‌రావ్, ప్రతాప్, నారాయణ రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 26 : జిల్లాలో ఉన్న ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల వివరాలు ఇవ్వాలని జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని, ఆర్‌టీఐ ద్వారా వివరాలు ఇవ్వాలని కోరినా సమాచారం లేదంటూ దాటవేసే ప్రయత్నాలు చేస్తున్నారని మందిమర్రికి చెందిన రాజేందర్ గౌడ్ ఆరోపించారు. సోమవారం ప్రజావాణి ఫిర్యాదుల విభాగంలో కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు.

మహిళలకు అవగాహన సదస్సు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 26 : ఆదిలాబాద్ రూరల్ మండలం కొత్తూరు గ్రామంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలకు సంబంధించిన హెల్ప్ లైన్ నంబర్లు, హక్కులు, చట్టాల గురించి జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి, కోటేశ్వర్ వివరించారు. బాల్య వివాహాలు అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది నిఖిల్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి

28 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఉట్నూర్, ఫిబ్రవరి 26 : ఈ నెల 28వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ప్రవీణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గిరిజన రెసిడెన్షియల్ జూనియర్ బాలిక కళాశాల కేబీ, బాలుర కళాశాల, చైతన్య జూనియర్ కళాశాల, పూలాజీబాబా జూనియర్ కళాశాల, అజ్మీరా రేఖా శ్యాంనాయక్ కళాశాలలో మొత్తం ఆరు సెంటర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సెంటర్ల వద్ద 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. ఈ పరీక్షలు 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాగుతాయని తెలిపారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

ఉట్నూర్, ఫిబ్రవరి 26: మండల కేంద్రంలోని పాత ఉట్నూర్ (లక్కీషా బంజారా నగర్)లో నూతనంగా నిర్మించిన ఆలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని సోమవారం భక్తులు ప్రతిష్ఠించారు. మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్, కవిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఈఈ రాథోడ్ భీంరావ్, దన్‌లాల్, పవార్ కృష్ణ, రాథోడ్ ఉత్తమ్, రవీందర్, అమృత్‌లాల్, విష్ణు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

పూజలు చేస్తున్న దంపతులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 26 : ఆదిలాబాద్‌లోని తిలక్ నగర్‌లో అఖిల గాండ్ల తేలి కుల సంఘం శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శివుడికి ప్రత్యేక పూజలు చేసి, ఆలయం ఎదుట ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, హోం నిర్వహించారు. పలువురు దంపతులు పాల్గొని హోమాది కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, గాండ్ల కులస్తులు, మహిళలు పాల్గొన్నారు.

జగదాంబా దేవీ ఆలయ వార్షికోత్సవం

ఖండిపల్లెలో పూజలు చేస్తున్న బంజారాలు

బోథ్, ఫిబ్రవరి 26 : ఖండిపల్లె గ్రామంలో జగదాంబా దేవీ ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. 14వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలోని జగదాంబా దేవీ, సేవాలాల్ మహారాజ్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. భోగ్ బండార కార్యక్రమం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో గ్రామ నాయక్ జాదవ్ సాకారం, కారోబార్ మంగులాల్ ఆడె, డావు శ్యాంరావ్ జాదవ్, తాజా మాజీ సర్పంచ్ అంగురిబాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

హీరాసుక జయంతి వేడుకలు

హీరాసుక చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 26 : ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ సంఘం ఆధ్వర్యంలో గోండి ధర్మగురు హీరాసుక జయంతి ఉత్సవాల వేడుకలు సోమవారం మండల కేంద్రంలోని ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ భవనం వద్ద వైభవంగా నిర్వహించారు. హీరాసుక చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు. సంప్రదాయ వాయిద్యాలు వాయిస్తూ మహిళలు, పురుషులు వేర్వేరుగా నృత్యాలు చేస్తూ ఆడిపాడారు. అనంతరం అక్కడి నుంచి భారీ శోభాయాత్రలో మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభ వేదికకు చేరుకున్నారు. కార్యక్రమంలో ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలు భావితరాలకు అందించాలి

ఆదివాసీ గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలు భావితరాలకు అందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోండి ధర్మగురు హీరాసుక జయంతి ఉత్సవాల వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా పహండి కుపర్ లింగో, హీరాసుక చిత్రపటానికి గిరిజన సంప్రదాయ ప్రకారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వికాస్‌మహాతో, ఆదివాసీ ప్రధాన్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు దుర్వ నగేశ్, జిల్లా ప్రధానకార్యదర్శి పుసం ఆనంద్‌రావ్, జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ గ్రామపటేల్ జ్ఞానేశ్వర్, డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ మండల నాయకులు, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు భాస్కర్, సుగుణ, నగేశ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎదులాపురం, ఫిబ్రవరి 26 : జిల్లా కేంద్రంలో కలెక్టర్ గ్రీవెన్స్ హాల్‌లో కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్‌యూ జిల్లా కార్యదర్శి సలాం వరుణ్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఏజెండాగానే ఏఎస్‌యూ ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రధాన కర్తవ్యమన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లో డైట్ చార్జీలు విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో సందీప్, దుర్వ నాగోరావ్, భీంరావ్, నరేశ్, సునీల్, పాండు, రాజు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఇచ్చోడ, ఫిబ్రవరి 26 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని రోడ్‌గూడ గ్రామానికి చెందిన ఉమాజీ ఉత్తమ్ (33) తన బంధువుల పెండ్లి పత్రికలు పంచడానికి సోమవారం ఉదయం సారంగాపూర్ మండలం నాఖతండా నుంచి జీవితి వెళ్లడానికి బయలుదేరాడు. ఎన్‌హెచ్ 44 రహదారిపై రాణి జిన్నింగ్ మిల్లు ఎదుట ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఉమాజీ ఉత్తమ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఢీ కొట్టిన వాహనం డ్రైవర్ వాహనాన్ని తీసుకొని పారిపోయాడు. గుర్తు తెలియని వాహనం కోసం పోలీసులు బృందాలుగా గాలిస్తున్నారు. ఉమాజీ ఉత్తమ్ బావ శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

ఇచ్చోడ, ఫిబ్రవరి 26 : పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ధరంపూరి గ్రామానికి చెందిన సోయం శంకర్(31) ఈ నెల 25వ తేదీన వ్యక్తిగత కారణాల వల్ల ఇంట్లో పురుగుల మందు తాగి తన అన్న సోయం విశ్వనాథ్‌కు ఫోన్ చేసి చెప్పాడు. కుటుంబీకులు హుటాహుటిన 108లో జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 26వ తేదీన ఉదయం మృతి చెందాడు. శంకర్ తల్లి సోయం మోతీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

పరామర్శ

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 26 : మండల కేంద్రంలోని బుద్ధనగర్ కాలనికి చెందిన మాజీ ఎంపీటీసీ భవాళే శీలానంద్, శామీమ్‌సుల్తానా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ముకాడే ఉత్తమ్, జితేందర్, జహీర్, తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

బావిని పరిశీలిస్తున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 26: వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. సోమవారం ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చాప్రాల్, గుట్టగూడలో ప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో కలిసి పర్యటించారు. గ్రామస్తులతో తాగునీటి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిషన్ భగీరథ నీటి ట్యాంకును, గ్రామ సమీపంలోని బావిని పరిశీలించారు. మిషన్ భగీరథ నీరు రాకుంటే బావినీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అదేవిధంగా మండలంలో ప్రతి గ్రామానికి నీటి సరఫరాయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఈకి సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సురేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన


మాట్లాడుతున్న యోగానంద సరస్వతి

జైనథ్, ఫిబ్రవరి 26 : లక్ష్మీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామాలయంలో సోమవారం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ సీతారాముడు లక్ష్మణ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గోపాల కృష్ణ మంఠం పీఠాధిపతి యోగానంద సరస్వతి ప్రత్యేక పూజలు, ధ్వజరోహణ, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, డీసీసీబీ బ్యాంకు చైర్మన్ భోజారెడ్డి, జడ్పీటీసీ అరుంధతి రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నార్నూర్, ఫిబ్రవరి 26 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రెండు రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివాసీ ప్రజా సొసైటీ, విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో గాదిగూడ మండలం కేజీవీబీ కళాశాలలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు, పెన్సిళ్లు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రియాంక, సంఘం అధ్యక్షుడు శంభు, మెస్రం గోవిందర్‌రావ్, శంకర్, సోనేరావ్, లింగు, తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న నాయకులు

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

మాట్లాడుతున్న జీసీడీసీ మెస్రం ఛాయ

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 26: పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జీసీడీసీ మెస్రం ఛాయ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ రూరల్ మండలం ఖానాపూర్‌గ్రామంలోని ఆశ్రమోన్నత బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు అన్ని అంశాల్లో ముందుకు సాగాలన్నారు. మధ్యలో చదువు ఆపకుండా ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ఆడ పిల్లలకు ఉన్న విద్యావకాశాలు, ఉద్యోగావకాశాల గురించి వివరించారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు, స్లిప్ టెస్ట్ నిర్వహణ వివరాలు పరిశీలించారు. ఆమె వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ విడుదల చేస్తున్న యూనియన్ సభ్యులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 26 : చలో యాదగిరిగుట్ట రాష్ట్ర మహాసభ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింగ్‌రావ్, పబ్లికేల్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావ్, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కోశాధికారి సురేశ్, ముఖ్య సలహాదారుడు రాథోడ్ బాబులాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల రవీందర్, సంఘం సభ్యులు సుభాష్, శ్యాం సుందర్, గంగయ్య, మహేందర్‌పాల్గొన్నారు.